# ఒక బొమ్మ-రెండు కథలు



రాజా! ...

రాజా!!...

విట్టూరుస్తూ మూడోసారి అనుకోబోయింది కిరణ్మయి. 'ఎలా వున్నాడో' అని నాలుగుసార్లు అనుకుంది.

రాజా కిరణ్మయిని ప్రేమిస్తున్నాడు. కాని, ఆమె అతన్ని ఏ భావంతోనూ చూడ్డంలేదు. అతను రోజుకు నాలుగయిదుసార్లు ఆ (ఇరుకు) చిన్న సందులో తన కోసం తిరుగుతున్నట్టు మొదట 'రమేష్' ద్వారా తెలుసుకుంది. ఆ తరువాత 'అతను' తనకి పుట్టినరోజున గులాబీ గ్రీటింగ్ ఇచ్చినప్పుడు, 'తన ఫ్రెండ్ అన్న' రమేష్‌తో చెప్పింది. అయితే ఆమెలో అతని గురించి కనీసం

## టిట్ ఫర్ టాట్

తన కోసం తిరుగుతున్నాడన్న కుతూహలం కూడా లేదు. ఇంతలో సడన్‌గా ఈ వార్త. తన కోసం అంత పని చేస్తాడని అనుకోలేదు. ఏమైనా ఈ రోజు హాస్పిటల్‌కు వెళ్ళాలి. నిద్ర మాత్రలు మింగేస్తే చనిపోతారని ఎవరో అనుకుంటుంటే వింది. అతి కష్టం మీద బతికించారని ఇందాక ఎవరో రమేష్‌తో అంటుంటే వింది. ఏమైనా హాస్పిటల్‌కి వెళ్ళాలనుకుంది.

మరుసటి రోజు కాలేజీ నుంచి వస్తూ సందులో వున్న హాస్పిటల్‌కి బయలుదేరింది. రూమ్ దగ్గర ఆగింది. లోపలికి వెళ్ళాలంటే ఏదో జంకు. అతను ఎలా ఫీలవుతాడో? ఇంతలో లోపల్నించి బిగ్గరగా నవ్వులతోపాటు మాటలు కూడా వినిపించాయి. అప్రయత్నంగా ఆగింది. "మొత్తానికి పెద్ద ప్రాక్టికల్ జోక్ వేశావురా!" అన్నారెవరో. "ఆ ! ఇదో పెద్ద ప్రాక్టికల్... ఏదో ఆరు నిద్రమాత్రలు మింగి, మీరంతా 'చచ్చిపోడానికి సిద్ధంగా వున్నాడు' అని చెప్పేట్టు చేశాను. ఇంక ఆ అమ్మాయి నా దారికెలా రాదో చూస్తాను" అంటున్నాడు రాజా. ఆ రాత్రంతా నిద్రపట్టలేదు కిరణ్మయికి. చివరకు ఒక నిర్ణయానికి వచ్చి పడుకొంది.

జంధ్యాల పౌర్ణమి రోజున హాస్పిటల్‌కి వెళ్ళి వచ్చిన రెండవ రోజున తమ వీధిలో యథాప్రకారం కనిపించిన రాజాను కేకేసింది కిరణ్మయి. అది ముందే ఊహించాడు రాజా. కాని, ఇంత తొందరగా పిలుస్తుందనుకోలేదు. ఆశ్చర్యపోతూ ఆమె ఇంట్లో అడుగుపెట్టాడు. ఇంట్లో ఆమె తల్లి సాదరంగా ఆహ్వానించింది. ఇంకా ఆశ్చర్యపోయాడు. "ఏమిటో బాబు! మా అమ్మాయి ఆ విషయం చెప్పాలని రెండ్రోజులనించి ప్రయత్నిస్తోంది. ఇవాళ రోజు కూడ కలిసింది" అని లోపలికి వెళ్ళి టిఫిన్ తీసుకొచ్చి "తీసుకో బాబు" అంది. అతను తేరుకోలేకపోతున్నాడు. 'ఆహా ఏమి అదృష్టం' అనుకుంటున్నాడు. ఇంతలో "రాజా! ఒక్కసారి మీ చెయ్యి చూపిస్తారా?" అంది. "ఎందుకో" అనుకుంటూనే చెయ్యి చాపాడు. అందమైన, ముద్దొస్తున్న రాఖీని తీసి అతని చేతికి కట్టింది. ఆశ్చర్యం నించి తేరుకొంటుండగా, "రాఖీ కట్టిన చెల్లెలికి ఎంతో కొంత బహుమానం ఇస్తారు. ఏమి ఇస్తారో మీ ఇష్టం!" అంది నవ్వుతూ.

అతను తేరుకోడానికి కొన్ని వారాలు పట్టింది.

—శ్రావణి

ఎందుకో తెలీదు, అందరూ నవ్వుతారు నన్ను చూసి. అందరూ! అమ్మా, నాన్నా, పిం మామా, మారగాయమ్మాయి కొట్లో సామాన్లమ్మే మామా అంతా- అసలు మా టామీ కూడా నన్ను చూసి నవ్వుతోందేమో అనిపిస్తుంది.

అప్పుడెప్పుడో అమ్మని చిన్న సైకిల్ రెండు చక్రాలది. నా సైజుది కొనిపెట్టమన్నాను. సైకిల్ కొనిపెడితే నీకు అన్ని సామాన్లు, కూరలు తెస్తా నమ్మా, నాన్నలాగా కాదు మంచి మంచి కాయలు తెస్తానని కూడా చెప్పాను. అమ్మ పకపకా నవ్వింది. అందరితో చెప్పి మరీ నవ్వింది. ఎందుకు నవ్వుతున్నావంటే, ఇంకా నవ్వింది. నాకు చాలా కోపం వచ్చింది. రాదా మరి...?

మొన్న కూడా అంతే అమ్మమ్మా, తాతా వచ్చారు! వస్తూ నాకు లాగుచొక్కా కూడా తెచ్చారు. నాకేం బాగా లేవు. వద్దు అన్నాను. నాకు

---

'శివం' - అంటే మంగళం

'ఇ' కారం శక్తి బీజాక్షరం

శివం లో శక్తి బీజం

తొలిగిపోతే 'శవం'

మిగులుతుంది-

పధ్నాలుగేళ్ల కుర్రాడు బాధతో మెలికలు తిరిగే తండ్రి ముఖంలోకి తదేకంగా చూస్తున్నాడు. రెప్పవాల్చకుండా చూస్తు న్నాడు.

తండ్రి కళ్లు ఒక్కసారి గిరగిర తిరిగి చూపు నిలిచి పోయింది.